సీఎం జగన్‌తోనే సొంతింటి కల సాకారం

- మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి
- పండుగలా జగనన్న కాలనీల్లో నూతన గృహ ప్రవేశాలు



కళ్యాణదుర్గం: లబ్ధిదారులకు ఇంటి పత్రాలను అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



రాయదుర్గం: పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం: అక్కచెల్లెమ్మల సొంతింటి కల నెరవేరింది. మహిళలకు సొంతిల్లు కట్టించాలన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మహా సంకల్పం సాకారమైంది. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని గూబనపల్లి జగనన్న లే అవుట్‌లో 'నవరత్నాలు పేదలందరికీ ఇల్లు' లో భాగంగా గురువారం సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి మంత్రి వేదమంత్రోచ్చారణల మధ్య సామూహిక గృహ ప్రవేశాలు చేసి ఇంటి ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. కళ్యాణదుర్గంలోని గూబనపల్లి లే అవుట్‌లో మొత్తం 342 మందికి స్థలంతో పాటు ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. సామూహిక గృహ ప్రవేశాలలో భాగంగా 143 ఇళ్లను ప్రారంభించామన్నారు. సీఎం జగన్‌తోనే ఎస్సీ, బీసీ, మైనార్టీల సంక్షేమం సాధ్యమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కోట్లాది రూపాయలు వెచ్చించి స్థలం కొనుగోలు చేసి ఇంటిని నిర్మిస్తోందంటే సీఎం జగన్ ఎంత మంచి మనసుతో ముందుకెళ్తున్నారో తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌పై ముందుచూపున్న ఏకైక సీఎం జగన్ మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఇస్తున్న ఇళ్లను చూసి టీడీపీ ఓర్వలేకపోతోందన్నారు. రాబోవు రోజుల్లో మంచి చేసిన వైఎస్సార్ సీపీని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మరోసారి బలపరచాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. అనంతరం ఇళ్ల నిర్మాణంలో హౌసింగ్, విద్యుత్ శాఖల అధికారుల చొరవను మంత్రి ప్రశంసించారు. అలాగే ప్రభుత్వ లక్ష్యం మేరకు పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఆర్తా వెంచర్స్ ప్రతినిధులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, కమిషనర్ వెంకటేశులు, ట్రాన్స్‌కో ఏడీ గురురాజ్, ఆర్తా వెంచర్ ప్రతినిధులు ప్రశాంత్, పృథ్వీ, హౌసింగ్ ఏఈలు రామ్మోహన్, లోక్‌నాథ్ చౌదరి, పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సుదీర్, తిరుమల వెంకటేశులు, జేసీఎస్ మండల కన్వీనర్ ఆంజినేయులు, కౌన్సిలర్లు అర్చన, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, కో ఆప్షన్ సభ్యులు అప్జల్, మారుతి, నాయకులు బాలా సోము, సుధాకర్‌రెడ్డి, మల్లికార్జున, ఉమేష్, పాండు, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో సామూహిక గృహ ప్రవేశాలు

ఉరవకొండ: మండల వ్యాప్తంగా గురువారం పండుగ వాతావరణం నడుమ సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆమిద్యాల, రాకెట్ల, షేక్షానుపల్లి, లత్తవరం, రాయంపల్లి తదితర గ్రామాల్లో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా జగనన్న ఇళ్లను ప్రారంభించారు. ఆమిద్యాలలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూకొఠారి, హౌసింగ్ డీఈ ప్రసాద్, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్ గృహాలను ప్రారంభించారు. ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన గృహాలను నిర్మించి నేడు పండుగ వాతావరణంలో ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

కూడేరు: మండల కేంద్రంలోని జగనన్న లే-అవుట్-2లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పలు గృహాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1388 పక్కా ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికి 761 మంది లబ్ధిదారులు ఇళ్లను ప్రారంభించారన్నారు. ఇంకా 627 ఇళ్ల నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ స్థలాన్ని కేటాయించి ఇళ్లు నిర్మించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంకే బాషా, హౌసింగ్ ఏఈ శేఖర్, వైస్ ఎంపీపీ దేవ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు రామాంజనేయులు, భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, ఎర్ర నాగప్ప, సత్తి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో హౌసింగ్ ఏఈ శివారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇళ్ల యజమానులకు తహసీల్దార్ ఓబుళేసు, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప గృహ స్వాధీన హక్కు పత్రాలను అందించారు. మండలంలో మొత్తం 1694 ఇళ్లు మంజూరు కాగా 889 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో టీపీ స్వాతి, వైఎస్సార్‌సీపీ నాయకులు గాంగ్యానాయక్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని కరకముక్కల గ్రామంలో గురువారం నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో జగనన్న నూతన గృహాలను సర్పంచు రామాంజనరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, లబ్ధిదారులతో కలసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లికార్జున, హౌసింగ్ ఏఈ నాయక్, పంచాయతీ కార్యదర్శి రమ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రాముడెడ్డి, జగదీష్‌రెడ్డి, గోపాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీల్లో పలు ఇళ్లను లబ్ధిదారులు గురువారం ప్రారంభించారు. దీంతో ఆయా కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొంది. మెచ్చిరి గ్రామంలో ప్రభుత్వం ద్వారా మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న కమ్మరి పద్మావతి ఇంటిని సర్పంచ్ కాపు ఊలెమ్మ, ఎంపీడీఓ కొండయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అనిల్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, ఇంజినీర్ అసిస్టెంట్ అనిల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జగనన్న కాలనీల్లోని ఇళ్లను ప్రారంభించారు. చిన్నహోతూరు సర్పంచు బాల్యం సుంకులమ్మ, ఎంపీడీఓ విజయలలిత, సీనియర్ నాయకుడు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, హౌసింగ్ ఏఈ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండ: ఆమిద్యాలలో ఇంటి యజమానికి మంజూరు పత్రం అందిస్తున్న స్పెషల్ ఆఫీసర్



కూడేరు: లబ్ధిదారురాలికి గృహ స్వాధీనపత్రం అందజేస్తున్న ఎంపీపీ నారాయణరెడ్డి



బెళుగుప్ప: ఇళ్ల యజమానులకు హక్కు స్వాధీన పత్రాలను అందిస్తున్న దృశ్యం



విడపనకల్లు: కరకముక్కల్లో జగనన్న ఇల్లు ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



రాయదుర్గం రూరల్: మెచ్చిరి జగనన్న కాలనీలో గృహప్రవేశాలను ప్రారంభిస్తున్న దృశ్యం



వజ్రకరూరు: చిన్నహోతురులో లబ్ధిదారులకు స్వాధీన పత్రాలు అందజేస్తున్న దృశ్యం

టీడీపీకి రాజకీయ సమాధి తప్పదు

రాయదుర్గంటౌన్: నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు పథకంతో రాష్ట్రంలో పేదలు తలెత్తుకుని తిరిగేలా సొంతింటి కలను సీఎం వైఎస్ జగన్ సాకారం చేస్తుంటే.. ఆ పేదల ఇళ్లను సమాధులతో పోల్చిన దుర్మార్గుడు చంద్రబాబునాయుడు అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. 2024 ఎన్నికల తరువాత పేదల ఉసురుతో చంద్రబాబుతోపాటు టీడీపీకి శాశ్వత రాజకీయ సమాధి తప్పదన్నారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని గౌడ లేఅవుట్ జగనన్న కాలనీలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం పండుగలా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, హౌసింగ్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి సామూహిక గృహ ప్రవేశాలను లబ్ధిదారులతో కలిసి విప్ ప్రారంభించారు. లబ్ధిదారులతో కలసి నూతన ఇంట్లో పూజ చేసి, ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో విప్ మాట్లాడారు. అక్కాచెల్లెమ్మల సొంతింటి కలను సీఎం జగన్ నెరవేరుస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అన్నారు. మేనిఫెస్టోను చెత్త పేపర్‌లా వెబ్‌సైట్ నుంచి తొలగించి పరారైన పార్టీ టీడీపీ అని, 2024 ఎన్నికల తరువాత కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. ప్రజలందరి భవిష్యత్తు కోసం మరోసారి సీఎంగా జగనన్నను ఆదరించాలని పిలుపునిచ్చారు.

అసమర్థుడు కాలవ

టీడీపీ హయాంలో గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉండి ప్రజలకు ఏమాత్రం మేలు చేయని అసమర్థుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. రాయదుర్గంలో ఒక సెంటు స్థలం కొనుగోలు చేసి పేదలకు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేవలం అవినీతి, దోపిడీతో కాలవ రూ.కోట్లకు పడగలెత్తి ప్రజలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఉనికి కోసం, పిచ్చిపట్టి రోజూ సీఎం వైఎస్ జగన్‌ను, నన్ను తిడుతూ సెల్ఫీ డబ్బాలతో టైంపాస్ చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, హౌసింగ్ ఏఈ జయచంద్ర, కౌన్సిలర్లు పొరాళ్ల గోవింద రాజులు, ఫక్రుద్దీన్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దేవరాజు, పుత్ర, మంజునాథ, పైతోట సంజీవప్ప, పద్మజ, శారదమ్మ, గోరంట్ల ఉష, శ్రీలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్ వైజార్ రిబ్కా, పొరాళ్ల శివకుమార్, బషీర్ అహ్మద్, భీమనపల్లి దివాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు వైజాగ్ రవి, ఓబ, రఘురాం, పవన్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చోళసముద్రానికి సబ్‌స్టేషన్ మంజూరు

- ఎమ్మెల్సీ శివరామిరెడ్డి



ఉరవకొండ: కూడేరు మండలంలోని చోళసముద్రం, పీఏబీఆర్ వద్ద నూతనంగా 132–33 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ చోళసముద్రంతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను గుర్తించి 132–33 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రభుత్వం స్పందించి సబ్‌స్టేషన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వర్షాలు విరివిగా కురుస్తున్న తరుణంలో భూగర్భజలాలు విపరీతంగా పెరిగాయన్నారు. ఎండిపోయిన బోర్లలో కూడా నీరు వస్తుండడంతో రైతులు పంట పొలాలకు నీటిని ఎక్కువగా వాడుతున్నారన్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరిగి లోఓల్టేజీ సమస్యలు ఎక్కువయ్యాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయించామన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం



హోంగార్డు భార్య నాగమణికి నగదు అందజేస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు మండలం అండేపల్లికి చెందిన హోంగార్డు మారెన్న కుటుంబానికి తోటి హోంగార్డులు ఆర్థికసాయం చేశారు. కళ్యాణదుర్గం పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం సీఐ తేజమూర్తి, ఎస్ఐ నాగమధు సమక్షంలో హోంగార్డు భార్య నాగమణికి రూ.85 వేలు నగదు అందజేశారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం సర్కిల్ పరిధిలోని హోంగార్డులు తమవంతుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని సీఐ అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది జయకుమార్, మారెన్న, బాబు పాల్గొన్నారు.

ఐటీఐతో మెరుగైన ఉద్యోగావకాశాలు



ఐటీఐ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న సీఐ హరినాథ్

ఉరవకొండ: ఐటీఐ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అపారమైన ఉద్యోగ అవకాశాలున్నాయని ఉరవకొండ అర్బన్ సీఐ హరినాథ్ తెలిపారు. గురువారం ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్నాతకోత్సవానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ నాగరాజు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో వివిధ ట్రేడుల్లో మొదటి, రెండు, మూడో ర్యాంకులు సాధించిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

కూడేరు: ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని సీహెచ్ఓ ఎం.జయ సూచించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్‌సీసీ నగర్‌లో 6 ఆంధ్ర గర్ల్స్ ఎన్‌సీసీ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. గురువారం ఆమె క్యాడెట్లకు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు . ఆరోగ్యంగా ఉన్నపుడే చదువు, ఇతర పనులపై శ్రద్ధ చూపుతారన్నారు. గైనిక్ సమస్యలపై నిర్లక్ష్యం చేయవద్దని , వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన క్యాడెట్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీడీ, ఉపాధ్యాయులు

కంబదూరు: కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైయ్యారు. ఈ నెల 11న అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి అండర్–14 యోగా విభాగంలో అంజలి, అండర్–17 జావిలింగ్ త్రో విభాగంలో కిరణ్‌కుమార్ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, పీడీ లలితమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యా సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పలకలు, పుస్తకాలు అందజేస్తున్న రెడ్ క్రాస్ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి

రాయదుర్గం రూరల్: మండలంలోని రాతిబావివంక (బొందనకల్లు) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 209 మంది విద్యార్థులకు గురువారం రెడ్ క్రాస్ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి విద్యాసామగ్రి అందజేశారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాలకు వచ్చిన సమయంలో చాలామంది విద్యార్థులు పలకలు, నోటు పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు తన దృష్టికి తెచ్చారన్నారు. అందుకోసం రూ.25 వేల విలువ చేసే పలకలు, నోటు పుస్తకాలు, కంపాక్స్ లతో పాటు పెన్నులు, పెన్సిళ్లు అందజేశామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బీటీ రవికాంత్, వైస్ ఎంపీపీ శాంతాబాయి, సర్పంచ్ హరిశ్చంద్ర నాయక్, రేకులకుంట శివారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయరాంనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బెళుగుప్ప: మండలంలోని గంగవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు హ్యాండ్‌బాల్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పోటీలకు ఎంపికయిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు ఎస్.సానియ, వి.నాగేశ్వరి, జె.సాయి చైతన్యలను స్థానిక ఎంపీటీసీ ప్రసాద్, సర్పంచ్ రోజా, పీడీ తిమ్మరాజు ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. ఈ నెల 10న కళ్యాణదుర్గంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభను చాటి ఈ నెల 14 నుంచి కడపలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం తెలిపారు.

సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన



అల్లాపురం సమీపంలో స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండలంలోని అల్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని గురువారం మంత్రి ఉషాశ్రీచరణ్ పీఏ దేవదాసు, ట్రాన్స్‌కో ఏడీఏ శ్రీనివాసులు పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అధికారుల వెంట సింగిల్‌విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, డీటీ కుళ్లాయప్ప తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్య బోధించండి

వజ్రకరూరు: ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ తిమ్మప్ప సూచించారు.గురువారం మండలంలోని ఛాయాపురం ఎంపీయూపీఎస్ పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు.

సంక్షిప్త సమాచారం

17న సర్వసభ్య సమావేశం

శెట్టూరు: మండలంలో ఈ నెల 17న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ లక్ష్మీదేవి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి మండల స్థాయి అధికాలు గత సమావేశంలో సభ దృష్టికి వచ్చిన అంశాలు, వాటి పరిష్కారాల వివరాలతో రావాలన్నారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం కమిటీ ఎంపిక

కూడేరు: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల కమిటీని గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిక చేశారు. మండలాధ్యక్షుడిగా పి.నారాయణపురానికి చెందిన నాగేశ్వరరెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా కమ్మూరు పెద్దన్న, కోశాధికారిగా చోళసముద్రం వెంకటేష్, కార్యదర్శిగా తిమ్మాపురం వెంకటేష్, ఉప కార్యదర్శిగా అరవకూరుకు చెందిన అనంతరాంప్రసాద్ ఎన్నికయ్యారు. వారిని ఉపాధి సిబ్బంది అభినందించారు.

నేడు శౌర్య జాగరణ యాత్ర

రాయదుర్గంటౌన్: విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న శౌర్య జాగరణ యాత్ర పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు వీహెచ్‌పీ రాయదుర్గంశాఖ పేర్కొంది. ఈ మేరకు గురువారం వీహెచ్‌పీ ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై లక్ష్మీబజార్, వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు మీదుగా శ్రీసీతారామ కళ్యాణ మంటపం వరకు కొనసాగుతుందన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు గోసాబావి వినాయక మండపంలో భోజన వసతి ఉంటుందన్నారు. హిందువులు హాజరై ర్యాలీని జయప్రదం చేయాలన్నారు.

ఇంటింటా రక్త పరీక్షలు

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు గ్రామంలో గురువారం వైద్యాధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో రెండు డెంగీ కేసులు నమోదవడంతో వైద్యాధికారులు బీసీ కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అరుణకుమారి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి, సచివాలయ ఏఎన్‌ఎంలు, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హాకీ మెటీరియల్ అందజేత

కళ్యాణదుర్గం: స్థానిక కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో గురువారం హాకీ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆర్డీటీ ఆధ్వర్యంలో హాకీ మెటీరియల్ అందించారు. పట్టణ సీఐ తేజమూర్తి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, అనంతపురం జిల్లా హాకీ జాయింట్ సెక్రటరీ ఎం.ఎస్ అక్రమ్‌బాషా చేతులమీదుగా రూ.35 వేలు విలువ చేసే క్రీడా పరికరాలను వారం క్రితం అండర్–10 విభాగంలో కళ్యాణదుర్గం రీజియన్‌లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు పంపిణీ చేసినట్లు పీడీలు రమేష్, కుళ్లాయిస్వామి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి మద్దిలేటి, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. 'జగనన్న ఆరోగ్య సురక్ష'



గుమ్మఘట్ట: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

గుమ్మఘట్ట/రాయదుర్గం/కంబదూరు/కూడేరు/విడపనకల్లు/బ్రహ్మసముద్రం/కుందుర్పి/బొమ్మనహాళ్/కళ్యాణదుర్గం: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని భూపసముద్రం గ్రామంలో సర్పంచ్ అనిల్ అధ్యక్షతన గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విప్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అబద్దపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ప్రజాధనాన్ని లూటీ చేసి అడ్డంగా దొరికిన చంద్రబాబు అండ్ కో వచ్చే ఎన్నికల సునామిలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీఎస్ మహేష్, ఎంపీపీ భవాని, ఎంపీడీఓ నరసింహమూర్తి, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, వైద్యులు రమేష్, సందేశ్‌కుమార్,బాలాజీనాయక్, మోహన్‌సాయి, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డి హీరేహాళ్ మండలంలోని మడెనహళ్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, వైద్యులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కణేకల్లు మండలంలోని రచ్చుమర్రిలో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో వైద్యులు రమేష్‌నాయక్, విజయ్‌కుమార్‌నాయక్, చంద్రమనోహర్, సంధ్య పాల్గొన్నారు. కంబదూరు మండలంలోని రాంపురంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులో వైస్ ఎంపీపీ బీమేష్,సర్పంచ్ చెన్నయ్య, డాక్టర్లు ఆసియ, ప్రసన్నకుమార్, ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్ రాజు, నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండ మండలంలోని చిన్నముష్టూరు ప్రభుత్వ పాఠశాలలో జగనన్న సురక్ష క్యాంపు ఏర్పాటు చేశారు. మండల ప్రత్యేక అధికారిణి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బుకొఠారి, సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ఈఓఆర్డీ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. కూడేరు మండలంలోని మరుట్ల–2వ కాలనీలో నిర్వహించిన వైద్య శిబిరంలో మరుట్ల సర్పంచ్ లావణ్య, కలగళ్ల సర్పంచ్ సువర్ణమ్మ, స్పెషలాఫీసర్ సత్యనారాయణ చౌదరి,డీటీ విశ్వనాథ్, వైద్యులు సరిత, లక్ష్మీనారాయణ, సూపర్ వైజర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. విడపనకల్లు మండలంలోని కరకముక్కలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచు రామాంజనరెడ్డి , ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీటీసీ మల్లికార్జున, వైద్యాధికారులు శ్రీదర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం మండలంలోని ఎరడికెరలో నిర్వహించిన వైద్యశిబిరంలో సర్పంచ్ అంజినమ్మ, ఎంపీడీఓ దాసానాయక్, తహశీల్దార్ బాలకిషన్, మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ , ఎంఈఓ ఓబుళపతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామాంజనమ్మ పాల్గొన్నారు. కుందుర్పి మండలంలోని మలయనూరులోనిర్వహించిన వైద్యశిబిరంలో ఎంపీడీఓ వెంకటనాయుడు, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, డాక్టర్లు అనూష, నారాయణస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఎంపీటీసీ కెంచమ్మ పాల్గొన్నారు. అలాగే బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో తహసీల్దార్ శ్రీనివాసులు, వైద్యాధికారిణి శ్రీలక్ష్మి, ఈఓపీఆర్డీ విజయమ్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఈశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి పాల్గొన్నారు. అదేవిధంగా కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లిలో ఏఎన్ఎం సరోజమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ భారతి, ఆశా కార్యకర్తలు పార్వతమ్మ, భాగ్యమ్మ, వలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఈనెల 17న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

నేటితో పంట నమోదు ప్రక్రియ ముగింపు

బొమ్మనహాళ్: ఖరీఫ్ సీజన్‌లో సాగు అయిన పంట నమోదు, ఈ–కేవైసీ కార్యక్రమం శుక్రవారం ముగుస్తుందని రాయదుర్గం వ్యవసాయ శాఖ ఏడీఏ లక్ష్మానాయక్ తెలిపారు. గురువారం మండలంలోని ఉంతకల్లు , ఉద్దేహాళ్ రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న ఈ–కేవైసీ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బొమ్మనహాళ్ ఏఓ సాయికుమార్, వీరాంజినేయులు, సర్పంచ్ ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.